కిన్నెరసాని పుట్టిలో ప్రయాణించిన కలెక్టర్

పుట్టిలో ప్రయాణిస్తున్న కలెక్టర్

పాల్వంచ రూరల్, నవంబర్ 16: కిన్నెరసానిని పర్యాటకంగా అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా కుడి కాలువలో పుట్టి ట్రయల్ రన్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పుట్టిలో ప్రయాణం వింత అనుభూతిని కలిగించిందని అన్నారు. కిన్నెరసాని పరిసర ప్రాంతాలను ఆహ్లాదకర వాతావరణంలో వీక్షించవచ్చని అన్నారు. పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. డ్యామ్‌సైట్ అధికారులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, నవంబర్ 16: సింగరేణి మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా బదిలీ వర్కర్, మహిళా జనరల్ మజ్దూర్లకు ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు 68 మందికి 58 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మణుగూరు ఏరియాలో వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో ఖాళీలను గుర్తించి ఆయా స్థానాల్లో ఉద్యోగ మహిళలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం శ్యాంసుందర్, డీజీఎం పర్సనల్ రమేశ్, డీజీఎం కే వెంకట్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరిరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, మణుగూరు ఏరియా సింగరేణి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో క్యాంటీన్ ప్రారంభం

ఇల్లెందు రూరల్, నవంబర్ 16: సింగరేణి ఇల్లెందు ఏరియా ఆస్పత్రిలో క్యాంటీన్‌ను జీఎం జాన్ ఆనంద్ శనివారం ప్రారంభించారు. క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేసిన డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావును, సివిల్ ఆఫీసర్ రవికుమార్‌ను అభినందించారు. అనంతరం, ఆస్పత్రిని సందర్శించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారులు శివప్రసాద్, గిరిధర్‌రావు, నర్సింహరాజు, బాలాజీనాయుడు, ధనుంజయ్‌రెడ్డి, మధుబాబు, క్రిష్టాఫర్, దిలీప్‌కుమార్, మహేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల మృతికి సంతాపం

దుమ్ముగూడెం, నవంబర్ 16: మండలంలోని కొత్త మారేడుబాక, పెద్దనల్లబల్లి గ్రామాలకు చెందిన కుంజా రామిచిట్టి, రామకృష్ణ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, కో-కన్వీనర్ జానీ పాషా, నాయకులు మృతుల నివాసాలకు వెళ్లి మృతదేహాలకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు తునికి కామేశ్, మోతుకూరి శ్రీకాంత్, జిలకర గంగరాజు, వర్సా పడగరాజు, పూసం రాజేశ్, పొడియం సుబ్బారావు, నాయకులు ఉన్నారు.

మరుగుదొడ్లను సకాలంలో నిర్మించాలి

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 16: మండలానికి మంజూరైన మరుగుదొడ్లను సకాలంలో నిర్మించాలని అధికారులను అదనపు డీఆర్‌డీఏ నల్లబోతుల రవి ఆదేశించారు. ఆయన శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో సమావేశమయ్యారు. మండలానికి మంజూరైన 90 మరుగుదొడ్లను, ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నర్సరీల్లో 4,41,000 మొక్కలను సిద్ధం చేయాలన్నారు. మునగ సాగుకు రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. ఎంపీడీవో పి.ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ప్రసాదరావు, ఏపీవో రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **SMT. CHINTHALACHERUVU JAYA** W/o. Krishna Murthy, **Aged :** 42Years, Occ:House wife, **R/o.** H.No.20-3-110, Indiranagar Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC Builind bearing H.No.20-3-110 with a plinth area of 200 Sq.Feet in the house site of an extent of 125.73 Sq.yards or 105-12 Sq Meters, situated with in Municipal limits at Indiranagar Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, bounded by: **EAST:** House of Dasari Mariyamma H.No.20-3-109, **WEST:** House of Ullapalli Rambabu H.No. 20-3-111, **NORTH:** CC Road, **SOUTH :** House of Ch. Nagaratnam H.No.20-3-96.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt.:16.11.2024

వేతనాలు పెంచకపోతే ఉద్యమం

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 16: సింగరేణివ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను డిసెంబర్ 9వ తేదీలోపు పెంచకపోతే ఉద్యమిస్తామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బ్రాంచి నాయకుడు భూక్యా రమేశ్ హెచ్చరించారు. కాంట్రాక్ట్ కార్మికులతో ఆయన శనివారం మాట్లాడుతూ.. వేతనాలు పెంచుతామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంకుమార్, నందిపాటి రమేశ్, గుగులోత్ సత్రం, ప్రభాకర్, భాస్కర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-338958-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

హామీల అమలుకు పోరాటాలు చేస్తాం..

- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మారే రామకృష్ణ
- 27న భద్రాద్రిలో బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం

భద్రాచలం: మాట్లాడుతున్న మానే రామకృష్ణ. అశ్వాపురం: మాట్లాడుతున్న కోడి అమరేందర్

భద్రాచలం, నవంబర్ 16: కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ పిలుపునిచ్చారు. భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్‌కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. తొలుత ఈ నెల 27న భద్రాచలంలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు పక్కన పెట్టి పక్క రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 27న భద్రాచలంలో జరిగే సమావేశానికి బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోతు కవిత, రాష్ట్ర నాయకుడు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు తాండ్ర వెంకటరమణ, చర్ల, దుమ్ముగూడెం మండలాల కన్వీనర్లు దొడ్డి తాతారావు, కణితి రాముడు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్లు రేపాక పూర్ణచందర్ రావు, నాయకులు బత్తుల నర్సింహులు, కొలరాజు, అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, బాడిస నాగరాజు, కీసర యువరాజు, ఆకోజు పృథ్వీ, రాసాల శివ, డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోండి

అశ్వాపురం, నవంబర్ 16: మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులను అశ్వాపురం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ హెచ్చరించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అమలు చేయలేని హామీలు ప్రజలకు చెప్పి అధికారం చేపట్టి 11 నెలలు అవుతున్నా ఇంతవరకు అమలు చేయలేదని దుయ్యబట్టారు. రేగాపై అనవసరంగా నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జాలే రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, కందుల కృష్ణార్జున రావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, నక్కనబోయిన పాపారావు, మేడవరపు సుధీర్, చుంచు రామ్మూర్తి, గద్దల రామకృష్ణ, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ బిడ్డకు గ్రూప్-4 ఉద్యోగం

బోగి సమ్మక్క

దమ్మపేట, నవంబర్ 16: హమాలీ బిడ్డ.. ముందుగా కానిస్టేబుల్ కొలువు, తాజాగా గ్రూప్-4 ఉద్యోగం సాధించింది. తండ్రి గర్వపడేలా చేసింది. దమ్మపేట గిరిజన సహకార సంస్థలో హమాలీగా పనిచేస్తున్న బోగి సత్యం కుమార్తె బోగి సమ్మక్క, చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించింది. అశ్వారావుపేట వీకేడీవీఎస్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసింది. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేసింది. అక్కడ చదువుతూనే, ఎలాంటి శిక్షణ లేకుండా స్వశక్తితో చదివి కానిస్టేబుల్ కొలువు సాధించింది. ఆ ఉద్యోగం చేస్తూనే గ్రూప్-4 పరీక్ష రాసింది. ఆ ఉద్యోగానికి కూడా ఎంపికైంది. కానిస్టేబుల్ ఉద్యోగం వదిలేసి, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా కొత్త కొలువులో చేరింది.

వైద్యాధికారికి ఫిర్యాదు

మణుగూరు టౌన్, నవంబర్ 16: మణుగూరు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు తమను ఇబ్బందులకు గురిచేస్తున్న బండారిగూడెం వెల్‌నెస్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. దీనివల్ల తాము విధులు నిర్వహించలేకపోతున్నామని, వెంటనే ఆమెను వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని, లేకపోతే సోమవారం నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని అన్నారు.

రికార్డుల తనిఖీ

ఇల్లెందు రూరల్, నవంబర్ 16: మండలంలోని ఇర్వవారి గుంపులో పిల్లలకు టీకాలు వేస్తున్న ఆశా వర్కర్ల వద్ద రికార్డులను కొమరారం డాక్టర్ లోహిత శనివారం తనిఖీ చేశారు. వివరాలు తెలుసుకున్నారు.

ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి

- ఇద్దరు జవాన్లకు గాయాలు
- ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఘటన
- ఘటనాస్థలంలో భారీగా మోహరించిన పోలీసులు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 16 : రాష్ట్ర సరిహద్దు ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర ఏజెన్సీ ప్రాంతంలో తుపాకుల మోత మోగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య శనివారం జరిగిన భీకర పోరులో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందగా.. ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. ప్రాథమిక వివరాల ప్రకారం.. మహారాష్ట్ర సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్-కాంకేర్ జిల్లాల్లో మావోయిస్టులు సమావేశమయ్యారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు అధికారులు కూంబింగ్ ఆపరేషన్స్ చేపట్టారు. మరోవైపు మావోయిస్టు పార్టీ నేత అభయ్ ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దుల్లో భారీ ప్లీనరీ నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో బీఎస్ఎఫ్, ఎస్టీఎఫ్, డీఆర్‌జీ బలగాలతోపాటు మహారాష్ట్ర సీ-60 బలగాలు సైతం ఈ ఆపరేషన్‌కు పూనుకున్నాయి. అయితే నారాయణ్‌పూర్-కాంకేర్ జిల్లాల సరిహద్దులో ఛత్తీస్‌గఢ్ భద్రతా దళాలు శనివారం ఉదయం సంయుక్తంగా ఉత్తర అబూజ్‌మడ్ ఇలాకలోని మాడ్ ఏరియా అడవుల్లో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహిస్తుండగా వారికి తారసపడ్డ మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగడంతో ఇరువర్గాల మధ్య సుమారు గంటపాటు భీకరపోరు కొనసాగింది. దీంతో మావోయిస్టులు నాలుగు వైపులా చుట్టుముట్టిన జవాన్లపైకి కాల్పులు జరుపుతూనే అడవి మార్గం గుండా పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఎదురు కాల్పుల్లో మృతిచెందిన ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు వారికి సంబంధించిన ఆయుధ, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నట్లు కాంకేర్ జిల్లా ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఎలసెల వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు సైతం గాయపడ్డారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అనంతరం హెలికాప్టర్ ద్వారా మెరుగైన చికిత్స కోసం రాయ్‌పూర్‌కు తరలించారు. ఘటనా స్థలంలో ప్రత్యేక బలగాలు మోహరించి సెర్చింగ్ ఆపరేషన్స్ ముమ్మరం చేశాయి. మృతుల వివరాలను అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

రోడ్డుపై రాళ్లు పెట్టి గిరిజనుల నిరసన

కేవోసీ దుమ్ము, దూళి నుంచి రక్షించాలని దాస్‌తండా-రేగులతండా గిరిజనుల ఆవేదన

రోడ్డుపై రాళ్లు అడ్డుపెట్టి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

టేకులపల్లి, నవంబర్ 16 : కోయగూడెం ఓసీకి నిత్యం వెళ్లే లారీలు దుమ్ము దూళి వెదజల్లుతున్నాయని, దీంతో ఇళ్లలోకి దుమ్ము చేరడంతో అనారోగ్యం బారిన పడుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తూ మండలంలోని దాస్‌తండా-రేగులతండాల గిరిజనులు శనివారం రోడ్డుకు అడ్డుగా రాళ్లు పెట్టి నిరసన తెలిపారు. దాస్‌తండా-రేగులతండా మీదుగా కోయగూడెం ఉపరితల గనికి వెళ్లే మార్గంలో రెండేళ్ల క్రితం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. దీంతో ఆ రోడ్డు మీదుగా వెళ్తున్న కేవోసీ భారీ లారీలు, టిప్పర్లు దుమ్ము వెదజల్లడంతో ఇళ్లు, పరిసరాలు దుమ్ముతో నిండిపోతున్నాయి. దీని గురించి గతంలో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో శనివారం రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టి నిరసన తెలిపారు. వెంటనే నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయడానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని గిరిజనులు కోరారు.

సింగరేణి ఆస్తులను కాపాడాలి

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 16: సింగరేణిలో చోరీల నివారణ, సంస్థ ఆస్తుల కు రక్షణ తదితరాంశాలపై సెక్యూరిటీ జీఎం సీహెచ్ లక్ష్మీనారాయణ శనివారం అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులతో సమీక్షించారు. సెక్యూరిటీ మ్యాన్ పవర్ స్థితి, రికార్డుల నిర్వహణ, సకాలంలో వేతనాలు చెల్లింపు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పనితీరు, ఏరియాల్లో మొబైల్ టాస్క్‌ఫోర్స్, యాంటీ కోల్ థెఫ్ట్ స్క్వాడ్, ఇంటిలిజెన్స్ పనితీరు, మాజీ సైనికులను ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లుగా నియమించడం తదితర విషయాలపై చర్చించారు. ఎస్‌వోటు జీఎం (సెక్యూరిటీ) వేణుమాధవ్, అధికారులు జాకీర్ హుస్సేన్, శ్రీనివాసరావు, అంజిరెడ్డి, శ్రీనివాస్, వీరారెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, బీహెచ్ఈఎల్ సర్వీసులను పునరుద్ధరించాలి

భద్రాచలం, నవంబర్ 16: భద్రాచలం నుంచి కూకట్‌పల్లి, బీహెచ్ఈఎల్‌కి వెళ్లే ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని సీపీఎం భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా నడుస్తున్న సర్వీసులను అర్ధాంతరంగా నిలిపివేయడం సమంజసం కాదని, వీటి రద్దు వల్ల అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన డీఎం సర్వీసులను పునరుద్ధరించేందుకు పునరాలోచిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకట్రామారావు, పారెల్లి సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లను సకాలంలో నిర్మించాలి

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 16: మండలానికి మంజూరైన మరుగుదొడ్లను సకాలంలో నిర్మించాలని అధికారులను అదనపు డీఆర్‌డీఏ నల్లబోతుల రవి ఆదేశించారు. ఆయన శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో సమావేశమయ్యారు. మండలానికి మంజూరైన 90 మరుగుదొడ్లను, ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో పి.ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ప్రసాదరావు, ఏపీవో రామచంద్రరావు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పరిశీలన

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 16: చంద్రుగొండ మండలం తిప్పనపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం, అన్నపురెడ్డిపల్లి, అబ్బుగూడెం పంచాయతీల్లో శనివారం సమగ్ర ఇంటింటి సర్వేను జడ్పీ సీఈవో చంద్రశేఖర్ పరిశీలించారు. తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఎన్యుమరేటర్లతో చెప్పారు. చంద్రుగొండ ఎంపీడీవో అశోక్, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఆర్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాల పరిశీలన

ములకలపల్లి, నవంబర్ 16: మండలంలోని మాదారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ శనివారం పరిశీలించారు. పౌర సరఫరాల శాఖ అధికారి త్రినాథ్‌బాబు, సొసైటీ చైర్మన్ నడివల్లి సునంద పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, నవంబర్ 16: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

సత్యనారాయణస్వామి వ్రతాలు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దే వస్థానంలో చిత్రకూట మండపంలో కార్తీకమాసం సందర్భంగా శనివారం సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆరుగురు జంటలతో సత్యనారాయణస్వామి వ్రతం చేయించారు.

కేవోసీ పీవోకు సన్మానం

టేకులపల్లి, నవంబర్ 16: మండలంలోని సింగరేణి కేవోసీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా ఇటీవల విధుల్లో చేరిన గోవిందరావును ఏఐటీయూసీ నాయకులు శనివారం సన్మానించారు. ఎండి.నజీర్ అహ్మద్, దాసరి రాజారాం, కొంగర వెంకటేశ్వర్, కొరిమి సుందర్, సంజీవ చారి, గుగులోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

టేకులపల్లి, నవంబర్ 16: మండలంలోని 64 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం పంపిణీ చేశారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, ఎంపీవో గణేష్ గాంధీ, ఆర్ఐ రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 16: అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఈ నెల 18,19,20 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. ఆయన శనివారం గురుకులంలో డీఈవో వెంకటేశ్వరాచారి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 900కు పైగా ప్రదర్శనలు వస్తాయని చెప్పారు. జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణ ప్రారంభం

చుంచుపల్లి, నవంబర్ 16: మండలంలోని చుంచుపల్లి రైతు వేదికలో దేశీ శిక్షణ బ్యాచ్(ఇన్‌పుట్ డీలర్లు)ను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) బాబురావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ విస్తరణ, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం, పంట ఉత్పాదకత పెంచడం లక్ష్యంగా ఉండాలన్నారు. కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, ఫెసిలిటేటర్ డేవిడ్ జయపాల్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

పాల్వంచ రూరల్, నవంబర్ 16: మండలంలోని సోములగూడెం గ్రామస్తురాలు పెద్దినేటి అనసూర్య ఇటీవల మృతిచెందింది. ఆమె కుటుంబానికి పాల్వంచకు చెందిన మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ శనివారం రూ.69,000 అందించారు. సంఘం బాధ్యులు చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, వీరమోహన్ రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరావు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పాల్వంచ, నవంబర్ 16: పాల్వంచ నవభారత్ గాంధీనగర్ మూడవ వార్డు కారిభారి నూతన కమిటీని శనివారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. గౌరవాధ్యక్షుడిగా బానోత్ బాలూనాయక్, బాధ్యులుగా మాలోత్ కోటి నాయక్, బానోత రాము నాయక్, వాంకుడోత్ లాలు నాయక్, బానోత వీరన్న, మంగీలాల్, గుగులోత్ రాంబాబు, బన్సీ, మాలోత్ వీరన్న, బానోత్ సాగర్, గుగులోత్ లచ్చిరాం, దీప్ సింగ్, మరో 22 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

పాల్వంచ, నవంబర్ 16: కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంత గ్రామాల గిరిజన కాంట్రాక్టర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 11వ రోజుకు చేరుకున్నాయి. యాష్ సేల్ ఆర్డర్‌ను అర్హులైన ఎస్టీ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా తుంగలో తొక్కి గిరిజన కాంట్రాక్టర్లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ వారు ఈ రిలే దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షలకు వివిధ సంఘాల నాయకులు దాసరి నాగేశ్వరరావు, శీలం సమ్మయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, తదితరులు మద్దతు తెలిపారు.

ఎమ్మెల్యే ఇంటికి సర్వే సిబ్బంది

ఇల్లెందు, నవంబర్ 16: ఇంటింటి సమగ్ర సర్వేలో భాగంగా మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంటికి సిబ్బంది శనివారం వెళ్లారు. కనకయ్య-లక్ష్మి దంపతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

కోతుల బెడద తప్పించాలని వినతి

పాల్వంచ, నవంబర్ 16: పట్టణంలోని నవభారత్ గాంధీనగర్‌లో కోతుల బెడద నుంచి తమకు విముక్తి కలిగించాలని కోరుతూ బాధితులైన స్థానికులు శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందించారు. శేఖర్‌బాబు, మందడపు వెంకటేశ్వర్లు, నామా సతీష్ బాబు, కొర్రా చీనా, వెంకటేశ్వర్లు, దిలీప్, రమేష్ పాల్గొన్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బైక్

**తండ్రీకొడుకు అక్కడికక్కడే దుర్మరణం